



# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక







కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 సోమవారం 24-08-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04


## అమెరికాతో యుద్ధంలో ఉన్నాం: కెనడా ప్రధాని సంచలనం

- కెనడా వస్తువులపై 50 శాతం సుంకాలు విధించిన అమెరికా
- ఇది మా సార్వభౌమాధికారంపై దాడి అని కార్నీ వ్యాఖ్య
- అమెరికాపై ప్రతీకార సుంకాలకు సిద్ధమైన కెనడా



అగ్రరాజ్యం అమెరికాతో తాము యుద్ధంలో ఉన్నామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం మేర సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## హర్మూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

- హర్మూజ్ జలసంధిని అమెరికా కొత్త భూభాగంగా అభివర్ణించిన ట్రంప్
- మ్యాప్ సహా సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను భ్రమలుగా కొట్టిపారేసిన ఇరాన్



అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా మిగతా 2లో

## అమెరికాకు సహకరిస్తే శత్రువులుగానే చూస్తాం

- అమెరికా ఆర్థిక యుద్ధంలో పాలుపంచుకోవద్దన్న ఇరాన్
- అమెరికా దిగ్బంధనంలో చేరొద్దని పొరుగు దేశాలకు హెచ్చరిక
- అలా చేస్తే హర్మూజ్ జలసంధిని మూసేస్తామన్న ఇరాన్
- అమెరికా చర్యలు విఫలమవుతాయని జోస్యం



తమపై అమెరికా సాగిస్తున్న ఆర్థిక యుద్ధంలో ఏ దేశమైనా పాలుపంచుకుంటే, ఆ దేశాన్ని కూడా తమ శత్రువుగానే పరిగణిస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా 2లో

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి



- '22ఏ'పై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్
- ధరణికన్నా భూభారతితోనే ఎక్కువ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- భూదందా బాధితులకు ఉచిత న్యాయ సాయం అందిస్తామని వెల్లడి

భూభారతి పేరిట లక్షలాది ఎకరాల ప్రైవేటు భూములను 22ఏ నిషేధిత జాబితాలోకి చేర్చి దందా చేస్తున్న వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత రెండు, మూడేళ్లలో 22ఏలో చేర్చిన, తొలగించిన భూములపై విచారణ జరగాలన్నారు. బాధితులకు మండలస్థాయి నుంచి మిగతా 2లో

## హైదరాబాద్‌కు వచ్చాక
# అన్నీ మాట్లాడతా

### లండన్ పర్యటన సక్సెస్..

- ఆ కారణంతోనే యూఎస్ పర్యటనకు.. కేంద్రం అనుమతి నిరాకరించింది: సీఎం రేవంత్ రెడ్డి
- రాజకీయ కారణాలతోనే.. అమెరికా పర్యటన రద్దుపై రేవంత్ స్పందన
- రాజకీయ కారణాలతో కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణకు సంబంధించిన అన్ని అంశాలపై మాట్లాడతానని తెలిపారు.
- ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ విషయాలపై ఆదివారం క్లుప్తంగా మాట్లాడారు.
- కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.
- సీఎం మునుపటి షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి అమెరికా బోస్టన్ వెళ్లాల్సి ఉంది. అయితే కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంతో రేవంత్ ఈ రోజు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.



లండన్: రాజకీయ కారణాలతో కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణకు సంబంధించిన అన్ని అంశాలపై మాట్లాడతానని తెలిపారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ విషయాలపై ఈ రోజు (ఆదివారం) క్లుప్తంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. లండన్‌లో తన సమావేశాలు, కార్యక్రమాలు పూర్తయ్యాయని గత మూడు రోజులుగా తనకు లభించిన అపూర్వమైన మద్దతుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో

## మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం కొత్త శకంలోకి




- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.
- చరిత్రాత్మక చంద్రయాన్-3 చంద్రునిపై ల్యాండింగ్, ఆదిత్య-ఎల్1 సూర్య అన్వేషణ, అలాగే అంతరిక్షంలో భారతదేశ భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరుస్తున్న అద్భుతమైన స్పాడెక్స్ డాకింగ్ ప్రదర్శనల వరకు, ఇస్రో, మన శాస్త్రవేత్తల అసాధారణ విజయాలను మనం వేడుక చేసుకుంటామని వ్యాఖ్యానించారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలకు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రాత్మక చంద్రయాన్-3 చంద్రుని పై ల్యాండింగ్, ఆదిత్య-ఎల్1 సూర్య అన్వేషణ, అలాగే అంతరిక్షంలో భారతదేశ భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరుస్తున్న అద్భుతమైన స్పాడెక్స్ డాకింగ్ ప్రదర్శనల వరకు, ఇస్రో, మన శాస్త్రవేత్తల అసాధారణ విజయాలను మనం వేడుక చేసుకుంటామని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మిగతా 2లో

## ఏపీలో బడుల గురించి
# కూటమి సర్కారుది అసత్య ప్రచారం

### కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు

- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి



ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు మిగతా 2లో

## యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోంది



- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారిందన్న పీఎం
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

## దళారులపై ఉన్న ప్రేమ
# చేనేత కార్మికులపై ఏది?

### రేవంత్ రెడ్డి.. ఇదేనా మీరు చెప్పే అంతర్జాతీయ ప్రమాణాలు

- రాహుల్‌జీ.. మౌనమేల?
- ఢిల్లీలో ఒక న్యాయం, ఇక్కడ మరో న్యాయమా?
- జీవో 97పై హరీశ్‌రావు ఆగ్రహం
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు.



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులకు అందజేసిన మిగతా 2లో

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



- కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు.
- ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు.

కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. శబరిమలలో అయ్యప్ప స్వాములు మిగతా 2లో

## ప్రపంచ జలక్రీడల
# గమ్యస్థానంగా విశాఖ

### టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి.. సీఎం చంద్రబాబు నివాళి..

- రాష్ట్రంలో వరల్డ్ స్పోర్ట్స్ ఈవెంట్లు నిర్వహిస్తాం.. భిన్న నేపథ్య దేశాలైనా క్రీడలతో ఐక్యంగా ఉండాలి
- విశాఖలో స్పోర్ట్స్ టూరిజానికి అపార అవకాశాలు.. అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లకు మెండుగా ఉపాధి
- ఏపీలో సమగ్ర క్రీడా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం.. బ్రిక్స్ సదస్సులో సీఎం చంద్రబాబు
- విశాఖలో ప్రారంభమైన 2 రోజుల సదస్సు.. భారత బృందానికి కేంద్ర మంత్రి మాండవీయ నేతృత్వం
- ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు.
- ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలబడ్డారని కొనియాడారు.




ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మిగతా 2లో

## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం



- ఏఈ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి గొట్టిపాటి
- దళారుల మాటలు నమ్మవద్దని నిరుద్యోగులకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా 629 ఏఈ పోస్టుల భర్తీకి ఏర్పాట్లు పూర్తి
- లక్షకు పైగా దరఖాస్తులు.. పారదర్శకంగా నియామకాలు చేపడతామన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉద్యోగాల భర్తీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసేందుకు మిగతా 2లో

## పెళ్లికి నిరాకరిస్తున్న ప్రియుడు
# ఇంటి ఎదుట యువతి బైఠాయింపు



**పోరు తెలంగాణ ప్రతినిధి// మెట్ పల్లి :** పట్టణంలోని ఏకలవ్యనగర్‌లో ప్రేమ పేరుతో వంచించి పెళ్ళికి నిరాకరిస్తున్న యువకుని ఇంటిముందు గత రెండు రోజులుగా యువతి బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ...ఏకలవ్యనగర్‌కు చెందిన అంగడి శిరీష అనే యువతీ అదే కాలనీ కి చెందిన పాలకుర్తి సతీష్ గత ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నప్పటికీ సతీష్ పెళ్లికి నిరాకరిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.సతీష్ విదేశాలకువెళ్లి తిరిగి వచ్చిన తర్వాత తనను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చాడని,తనకు వచ్చిన వివాహ సంబంధాలను సైతం తిరస్కరించాలని మాయ మాటలతో నమ్మించి ప్రస్తుతం పెళ్లికి నిరాకరిస్తున్నాడని రెండు రోజుల క్రితం ఇంటికి వెళ్లి నిలదీయగా వారి కుటుంబ సభ్యులతో కలిసి తనపై దాడి చేసి గాయపరచారన్నారు.మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోవట్లేదని యువతి ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో తనకు న్యాయం చేయాలంటూ శనివారం నుండి సతీష్ ఇంటి ఎదుట బైఠాయించగా ప్రియుని కుటుంబ సభ్యులు ఇల్లుకు తాళం వేసి పారిపోయారని తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని స్పష్టం చేశారు.అటు తన కుటుంబ సభ్యులు ఇంట్లోకి రానివ్వడం లేదని,ఇటు ప్రియుని కుటుంబ సభ్యులు రానివ్వడం లేదంటూ తనకు చావే శరణ్యమని శిరీష తెలిపారు.

# నేత్రదానం చేసిన శాంతమ్మ

సదాశయ మండల అధ్యక్షులు కొండ్ర వేణు ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామానికి చెందిన జింకిరి శాంతమ్మ అనారోగ్యంతో మరణించగా సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షులు డాక్టర్ కొండ్ర వేణు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, ఎల్ వి పి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించారు నాడు తండ్రి , నేడు తల్లి నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు, కోడండ్లు మనుమలు మనుమరాళ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం,మేరుగు సారంగం, సంతోష్,డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, అల్లం సతీష్, నవీన్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీకృష్ణ సేవ విద్యార్థి చైతన్య యాత్ర

యాదవ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో






**పోరు తెలంగాణ ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఆగస్టు 23 యాదవ విద్యార్థి వసతి గృహం నిర్మాణానికి విరాళాలు కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యాదవ విద్యార్థుల భవిష్యత్తు యాదవ సమాజ ప్రగతి కోసం యాదవ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ జిల్లా యాదవ సంఘం మేకల నరసయ్య యాదవ్ పాలకుర్తి మండలం లో అన్ని గ్రామాలు రథయాత్ర నిర్వహించడం జరిగింది . ఆదివారం పాలకుర్తి బసంత్ నగర్ తక్కలపల్లి కొత్తపల్లి రామారావు పల్లి పొట్యూరు ,మండల మొత్తం యొక్క రథయాత్ర నిర్వహించారు యాదవ జాతి పురుషోత్తరాల కోసం జిల్లా కేంద్రంలో ఈ యొక్క వసతి గృహముదాయాన్ని సమకూర్చేందుకు యొక్క మంచి కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో శ్యామల యాదవ కుల బంధువులను చైతన్య పరుస్తున్నారు సెప్టెంబర్ మూడవ తారీకు ఈ యొక్క రథయాత్ర ముగిస్తుంది పెద్ద పెళ్లి పెద్ద ఎత్తున ర్యాలీ , నాలుగో తారీఖు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తారని నాయకులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే పాయం
# చొరవతోలిరోడ్లకు మోక్షం



**మణుగూరు ఆగస్టు 23 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** నియోజకవర్గ పరిధిలోని "బూర్గంపహాడ్ మండలం నుండి దుగినేపల్లి వరకు" రోడ్డు నిర్మాణాభివృద్ధి పనులకై ఆయా మండల లిప్రజల మెరుగైన రవాణా మరియు ప్రయాణ సులభతరముకైలిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో సుమారు రూ.68.93 కోట్లతో రోడ్లభివృద్ధి కి మంజూరు చేశారు నియోజకవర్గ అభివృద్ధి కి కోట్ల రూపాయలు మంజూరు చేపించిన ఎమ్మెల్యే కి నియోజవర్గ ప్రజలు హర్షం వెళ్లి బుచ్చారు

## ముప్కాల్ మండల వార్డు మెంబర్ ల
# కమిటి అధ్యక్షుడి గా కంచు సతీష్



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండల వార్డు మెంబర్ ల కమిటి అధ్యక్షుడిగా కంచు సతీష్ ను ఎన్నుకున్నట్లు జిల్లా వార్డు మెంబర్ అసోసియేషన్ కమిటి ఆదివారం తెలిపింది.తెలంగాణ వార్డు మెంబర్ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు నాంపల్లి జ్యోతి ఆదేశాల మేరకు జిల్లా వార్డ్ మెంబర్ కమిటి ఇంచార్జి కర్బ సాయిలు, కో ఇంచార్జి సిరికొండ కళ్యాణ్ ల సమక్షంలో సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో ఉపాధ్యక్షునిగా సురేష్,దీపక్,రాజు , కార్యదర్శిగా ప్రదీప్,కో ఆర్డినేట్స్ గా రాజేశ్వర్,మల్లయ్య, సలహాదారులుగా సాయిలు, సవిత,అంజలి,రాజు,సభ్యులు గా సవిత, మయూర్, రాజు,సోని, గంగాధర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రభుత్వ సంక్షేమ
# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం..

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్..





**మహేశ్వరం, ఆగస్టు 23, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం చేకూరుతుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం కందుకూరు మండల పరిధిలోని కొలనుగూడ గ్రామంలో లబ్ధిదారులు గోరిబీ, పర్వీన్, మానస, పోచమ్మ, పద్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కండ్లల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకతీతంగా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భరోసాను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణా నాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు కె. రాణా ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు పాండురంగారెడ్డి, ఎండి అఫ్జల్ బేగ్, వెంకటేష్, సరికొండ పాండు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సూర్యగిరి రేణుక ఎల్లమ్మ
# బోనాలకు రావాలని బిజెపి నేతలకు ఆహ్వానం

**మహేశ్వరం, ఆగస్టు 23, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబోజీ శ్రీకాంత్ యాదవ్ రావిరాలలో నిర్వహించే సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు, ఘటం కార్యక్రమానికి రావాలని కోరుతూ.. రఘునందన్ రావు, వెంకటరమణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నవీన్ యాదవ్, గోడెం నాగేష్, గువ్వల బాలరాజు లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మైసమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు





**మహేశ్వరం, ఆగస్టు 23, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అగరమయ్య గూడ లో జరిగిన మైసమ్మ బోనాల ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేవంత్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు వస్త్రాలు
# అందజేసిన మాజీ జడ్పిటిసి తిర్మల్ గౌడ్





**దోమకొండకామారెడ్డి జిల్లా ప్రతి నిధి:ఆగస్టు23.(పోరు తెలంగాణ న్యూస్:) :** దోమకొండలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్ నూతన వస్త్రాలను అందజేశారు. ఆదివారం దోమకొండలో రావులపల్లి పూజిత- రంజిత్ గౌడ్, కామిండ్ల లక్ష్మి- అంజయ్య, అయ్యవారి ఉమారాణి- స్వామి నిమ్మ సరిత -బాలరాజ్ లు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు ఇళ్లు మంజూరి లబ్ది చేకూరుతుందన్నారు. మండలంలో 461 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. రెండో దశలో గుడిసెలు ఉన్న వారికే ప్రాధాన్యం ఇవ్వగా, మండలంలో 17 ఇళ్లు కొత్తగా మంజూరు అయ్యాయన్నారు. వివిధ దశల్లో ఆర్థికంగా లేక అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలకు సైతం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరు ఇస్తున్నట్లు తెలిపారు. బేస్ మెట్, పిల్లర్స్, గోడలు కలిగిన వారికి, ఇళ్లు కూలిపోయిన వారికి ఇళ్ల మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు రావటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నాయకులు తాటిపల్లి శ్రీకాంత్, అబ్రబోయిన స్వామి, నర్సింలు, షమ్మీ, కొండ ఆంజనేయులు, రాజేందర్, ఖలీం, బట్టి రాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముగ్గురిని రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలించిన బూర్గంపహాడ్ పోలీసులు



**బూర్గంపాడు ఆగస్టు 23 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** శనివారం నాడుతాళ్ల బొమ్మూరు ఐటిసి జామాయిల్ ప్లాంటేషన్ వద్ద గంజాయి సేవిస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా వారికి వైద్య పరీక్షలో గంజాయి సేవించినట్టు నిర్ధారించారు తర్వాత భద్రాచలంలోని రిహాబిల్టేషన్ సెంటర్ కి పంపారు

1. గడికొప్పుల శశి కుమార్
2. సోము సీతారామిరెడ్డి
3. మహమ్మద్ అఫ్రోజ్

ఎవరైనా మీ చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయి కి సేవిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకి సమాచారం ఇవ్వగలరు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడునని పోలీసులు తెలిపారు

## దోమకొండ సింగిల్ విండో (PACS)
# సొసైటీ చైర్మన్‌గా చంద్రయ్య గారి అనంత్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:ఆగస్టు 23( పోరు తెలంగాణ న్యూస్):** దోమకొండ వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో (PACS) చైర్మన్ గా అనంతరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఆయనకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మండల పార్టీ అధ్యక్షుడిగా, కార్యకర్తగా, క్రమశిక్షణ గల సీనియర్ నాయకుడిగా అనంత్ రెడ్డి పార్టీకి సేవలందించారని గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి దోమకొండ సింగిల్ విండో చైర్మన్‌గా నామినేట్ చేయడం ద్వారా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ న్యాయం చేశారని అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సహకార సంఘం ద్వారా రైతులకు అందాల్సిన సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు.రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు తదితర సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరెడ్డికి సింగిల్ విండో చైర్మన్ పదవి లభించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించడం పట్ల షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

ప్రభుత్వం ఆదుకోవాలంటూ విజ్ఞప్తి.





**మహేశ్వరం, ఆగస్టు 23, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామానికి చెందిన ఆరడి చిన్న శంకరయ్య జీవనోపాధి కోసం గొర్రెలు కాస్తూ ఉండేది. ఆదివారం గొర్రెలు వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి చెందడం జరిగింది. కుటుంబం జీవన ఉపాధి పై ఉండడం వలన కుటుంబం ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ వెంటనే ఆరడి చిన్న శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. కుటుంబం జీవనోపాధి గొర్రెలపై ఆధారపడి ఉండటం వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి చెందడం బాధాకరం అంటూ వెంటనే ప్రభుత్వం స్పందించి ఆరడి చిన్న శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన అల్లం దిలీప్ వయసు 26 సంవత్సరాలు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు ఒక సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ కి వెళ్లిన తగ్గకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఆదివారం ఉదయం వారి ఇంటిలోని బాత్రూం పైపుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయినడని మృతుని తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు

## నూతన సిఐ ఫణిందర్ తో
# వెలగ మొక్క నాటించిన వన ప్రేమికుడు






**పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 23 :** వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నూతన గా విచ్చేసిన సిఐ ఫణిందర్ తో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వెలగ పండ్ల మొక్కను నాటించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫణిందర్ కి సమ్మయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐ ఫణిందర్ మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు స్వయం కృషితో మొక్కలను నాటి చెట్లను పెంచాలని నిర్ణయించుకొని మొక్కలకు సంరక్షణ చేసి చెట్లను పెంచడం ముందు తరాలకు ఇతని సేవ మేలు జరగనుందని సమ్మయ్యను అభినందించారు.

# కొత్త సార్సాల సర్పంచ్‌పై దాడి ప్రాణ రక్షణ కల్పించాలి

విధులు నిర్వహిస్తుండగా

దాడి చేశారన్న సర్పంచ్....

వీధి దీపాలు, వినాయక చవితి ఏర్పాట్ల

పరిశీలనలో ఘటన....

ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు.....

సర్పంచ్‌లకు భద్రత కల్పించాలని

సర్పంచుల సంఘం డిమాండ్....

**పోరు తెలంగాణ ఆగస్టు 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పండుగల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం వంటి విధులు నిర్వహిస్తున్న ఓ గ్రామ సర్పంచ్‌పై దాడి జరిగిందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ కొండగొర్ల ప్రకాష్‌పై కొందరు మహిళలు చెప్పులతో దాడి చేశారని సర్పంచ్ ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు 1). బొయిరే తార (బిసి), 2). బోయిరే అక్షయ (బీసీ), 3). బొయిరే ఇందు (బిసి), 4). బొయిరే శంకర్ (బీసీ), 5). బొయిరే పోషం (బిసి), 6). దాగామ సిరివల్లి (ఎస్సీ), 7). దాగామ రాజు (ఎస్సీ), 8). బొయిరే లక్ష్మి (బిసి) ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.

**విధుల్లో ఉండగా ఘటన**

కొత్త సార్సాల గ్రామంలో వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించడంతో పాటు, రానున్న వినాయక చవితి వేడుకల నేపథ్యంలో ఉత్సవాల నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించేందుకు సర్పంచ్ కొండగొర్ల ప్రకాష్ గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యాల కోసం తాను విధులు నిర్వహిస్తున్న సమయంలో మహిళలు తనపై ఆగ్రహం వ్యక్తం చేసి దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాల్సి ఉండగా, ప్రజాప్రతినిధిపై దాడి చేయడం సరికాదని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు తెలుస్తోంది.

**మీడియా ముందు కన్నీటి పర్యంతమైన సర్పంచ్**

సర్పంచ్ కొండగొర్ల ప్రకాష్ మీడియా ముందు తన గోడును వెల్లబోసుకున్నారు. తనపై దాడి జరగడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యానని, తనకు ప్రాణ భయం ఉందని తెలిపారు. తనకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులు, వేడుకున్నారు. నన్ను రాజకీయపరంగా వ్యక్తి పరంగా దళితుడు సర్పంచ్ అయ్యారు అనే కారణంతో నన్ను ఇలా చేస్తున్నారు. అంటూ ఆరోపించారు.ఇంకా వారి మనసులో ఏముందో తెలియదు అంటూ ఏమైనా వ్యక్తిగత కారణాలు ఉన్నాయో తెలియదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "నాకు ప్రాణ భయం ఉంది.. నన్ను కాపాడండి" అంటూ సర్పంచ్ ఆవేదన వ్యక్త పరుస్తూ గ్రామ ప్రజల కోసం విధులు నిర్వహిస్తున్న తనకు రక్షణ లేకపోతే ప్రజాప్రతినిధిగా ఎలా పనిచేయగలనని ప్రశ్నించారు. తనకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

**న్యాయం కోసం వేడుకోలు**

తనపై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం వల్ల ప్రజాప్రతినిధుల్లో భయాందోళనలు నెలకొంటున్నాయని అన్నారు. తనకు న్యాయం జరగకపోతే తాను తీవ్రంగా నిరాశకు గురవుతానని నేను పురుగుల మందు తాగి చనిపోతానని సర్పంచ్ మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఎలాంటి పరిస్థితుల్లోనూ తనకు తాను హాని చేసుకోవద్దని, సమస్యను చట్టపరంగా పరిష్కరించుకునేందుకు కుటుంబ సభ్యులు, అధికారులు, పోలీసుల సహాయం తీసుకోవాలని సర్పంచ్ కొండ గొర్ల ప్రకాష్ ను పలువురు సూచిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి, చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వర్గీయులు కోరుతున్నారు.

**సర్పంచుల సంఘం ఆగ్రహం**

కొత్త సార్సాల సర్పంచ్‌పై జరిగిన దాడి ఘటనను సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండించింది. గ్రామస్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే సర్పంచులపై దాడులు జరగడం ఆందోళనకరమని సంఘం నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచులు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ విధులు నిర్వహిస్తారని, అలాంటి ప్రజాప్రతినిధులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. సర్పంచ్‌పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**సర్పంచులకు ప్రాణ రక్షణ కల్పించాలి**

సర్పంచులు గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు, పండుగల ఏర్పాట్లు వంటి అనేక అంశాల్లో ప్రజలతో కలిసి పనిచేస్తుంటారని సర్పంచుల సంఘం నాయకులు తెలిపారు. విధులు నిర్వహించే సమయంలో సర్పంచులకు రక్షణ లేకపోతే వారు ప్రజా సమస్యలపై స్వేచ్ఛగా పనిచేయడం కష్టమవుతుందని అన్నారు.

కొత్త సార్సాల సర్పంచ్‌కు తక్షణమే అవసరమైన భద్రత కల్పించాలని, ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి**

ఈ ఘటన నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. గ్రామంలో సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. వినాయక చవితి వంటి పండుగల సందర్భంగా గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పండుగ ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందుగానే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచిస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్**

కొత్త సార్సాల సర్పంచ్‌పై జరిగినట్లు ఆరోపణలు వచ్చిన దాడి ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సర్పంచుల సంఘం కోరింది. సర్పంచ్‌కు ప్రాణహాని ఉందని ఆయన స్వయంగా ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయన భద్రతకు సంబంధించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సర్పంచ్‌కు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులపై దాడులకు తావులేకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సర్పంచుల సంఘం స్పష్టం చేసింది సర్పంచ్‌పై దాడి చేయడం వంటి పరిణామాలతో కొత్త సార్సాల ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



# పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు.. ఇలా చేసి తింటే రుచికి ఇంటిల్లిపాది ఫిదా











పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు పిల్లలకు బలాన్ని ఇస్తాయి. కాబట్టి, మీరు కూడా మీ ఇంట్లో ఈ స్వీట్ రెసిపీని ట్రై చేసి వారికి రోజుకొకటి పెట్టండి ఎంతో ఇష్టంగా తింటారు. ఎలా చేయాలో ఇక్కడ చదివి తెలుసుకుందాం.. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు అటుకులు, ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము అర కప్పు బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి , 10 జీడిపప్పు, 10 కిస్మిస్ లు తీసుకోవాలి. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు అటుకులు, ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము అర కప్పు బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి , 10 జీడిపప్పు, 10 కిస్మిస్ లు తీసుకోవాలి.

1 / 5

మీరు ముందుగా ఒక కప్పు అటుకులను తీసుకుని పాన్‌లో వేసి మీడియం మంటపై బాగా వేయించాలి. అది చల్లారిన తర్వాత మిక్సీలో వేసి వాటిని పొడిలాగా చేసుకోవాలి. ఇక ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి 10 జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయించాలి. మీరు ముందుగా ఒక కప్పు అటుకులను తీసుకుని పాన్‌లో వేసి మీడియం మంటపై బాగా వేయించాలి. అది చల్లారిన తర్వాత మిక్సీలో వేసి వాటిని పొడిలాగా చేసుకోవాలి. ఇక ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి 10 జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయించాలి.

2 / 5

ఇక ఇప్పుడు బెల్లం తురుమును తీసుకుని దానిలో బాగా కరిగించి పాకంలాగా చేసుకుని దీనిలో ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుమును వేసి గరిటెతో కానీ చేతితో కానీ బాగా కలపి పక్కన పెట్టుకోవాలి. ఇక ఇప్పుడు బెల్లం తురుమును తీసుకుని దానిలో బాగా కరిగించి పాకంలాగా చేసుకుని దీనిలో ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుమును వేసి గరిటెతో కానీ చేతితో కానీ బాగా కలపి పక్కన పెట్టుకోవాలి.

3 / 5

ఆ తరువాత చివర్లో ఒక కప్పు అటుకుల పొడి వేసి దీనిలో మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ తర్వాత యాలకుల పొడి, జీడిపప్పు, 10 కిస్మిస్ వేసి కలిపి దించేయాలి. ఇది వేడిగా ఉన్నప్పుడే చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకుని ప్లేట్ లో పెట్టుకోవాలి. ఆ తరువాత చివర్లో ఒక కప్పు అటుకుల పొడి వేసి దీనిలో మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ తర్వాత యాలకుల పొడి, జీడిపప్పు, 10 కిస్మిస్ వేసి కలిపి దించేయాలి. ఇది వేడిగా ఉన్నప్పుడే చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకుని ప్లేట్ లో పెట్టుకోవాలి.

4 / 5

అంతే, వేడి వేడి పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు రెడీ. ఇవి పిల్లలకు బలాన్ని ఇస్తుంది. కాబట్టి, ఈ రెసిపీని ఇంట్లో ట్రై చేసి పెట్టి వారికి రోజుకొకటి పెట్టండి. ఎంతో ఇష్టంగా తింటారు. అంతే, వేడి వేడి పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు రెడీ. ఇవి పిల్లలకు బలాన్ని ఇస్తుంది. కాబట్టి, ఈ రెసిపీని ఇంట్లో ట్రై చేసి పెట్టి వారికి రోజుకొకటి పెట్టండి. ఎంతో ఇష్టంగా తింటారు.

# బ్లాక్ కాఫీతో కేలరీలు మంచులా కరిగిపోవాలా గ్రీన్ టీ వర్సెస్ బ్లాక్ కాఫీ ఏది బెస్ట్




నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత పెరిగింది. బరువు తగ్గడం కోసం డైట్ చేసేవారు, జిమ్‌కు వెళ్లేవారు ఎక్కువగా 'గ్రీన్ టీ' లేదా 'బ్లాక్ కాఫీ'ని ఆశ్రయిస్తుంటారు. ఈ రెండూ కూడా తక్కువ కేలరీలు కలిగి ఉండి, శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. కానీ, మీ శరీరతత్వానికి ఏది సరిపోతుంది? వేగంగా కొవ్వును కరిగించే సత్తా దేనికి ఉంది? అనే సందేహాలకు సమాధానం ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి రక్షణగా నిలిస్తే, బ్లాక్ కాఫీలోని కెఫీన్ తక్షణ శక్తిని అందిస్తుంది. ఒకటి పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును నిదానంగా కరిగిస్తే, మరొకటి వ్యాయామం చేసే సమయంలో మీ శారీరక సామర్థ్యాన్ని పెంచుతుంది. ఆకలిని నియంత్రించడంలో, కేలరీలను దహించడంలో ఈ రెండింటి మధ్య ఉన్న పోరాటంలో విజేత ఎవరు వైద్య నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.

**1. గ్రీన్ టీ**

ముఖ్య పదార్థం: ఇందులో జు+జ+ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది వ్యాయామం చేసేటప్పుడు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది.

కెఫీన్: ఇందులో కెఫీన్ తక్కువగా ఉండటం వల్ల గుండెపై ఒత్తిడి పడదు. ఎసిడిటీ సమస్య ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక.

ప్రయోజనం: ఇది నిదానంగా కానీ, దీర్ఘకాలికంగా బరువు తగ్గడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి తోడ్పడుతుంది.

**2. బ్లాక్ కాఫీ**

ముఖ్య పదార్థం: ఇందులో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, మెటబాలిజంను 3-11% వరకు వేగవంతం చేస్తుంది.

**శక్తి ప్రదాత:** వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల శక్తి స్థాయిలు పెరిగి, ఎక్కువ సేపు వర్కౌట్ చేసే సామర్థ్యం వస్తుంది.

ఆకలి నియంత్రణ: ఇది ఆకలిని కలిగించే హార్మోన్లను తాత్కాలికంగా అణచివేస్తుంది, దీనివల్ల తక్కువ ఆహారం తీసుకుంటారు.

ఏది ఎంచుకోవాలి మీరు వేగంగా కేలరీలను దహించాలనుకుంటే: బ్లాక్ కాఫీ ఉత్తమం. ఇది విశ్రాంతి సమయంలో కూడా ఎక్కువ కేలరీలను ఖర్చు చేసేలా చేస్తుంది.

**మీకు ఎసిడిటీ లేదా నిద్రలేమి సమస్యలు ఉంటే:** గ్రీన్ టీ సురక్షితమైన మార్గం. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా మేలు చేస్తుంది. ఏది తాగినా పరిమితంగా తీసుకోవడం ముఖ్యం. బ్లాక్ కాఫీని మరీ రాత్రిపూట తాగడం వల్ల నిద్రకు భంగం కలగవచ్చు. మీ జీవనశైలికి మరియు మీ శరీర అవసరాలకు అనుగుణంగా సరైన పానీయాన్ని ఎంచుకుని, క్రమబద్ధమైన వ్యాయామంతో మీ ఫిట్‌నెస్ లక్ష్యాలను చేరుకోండి.

ప్రజావాణికి అధికారులు సకాలంలో

# హాజరు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**ఆగస్ట్ 24 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# బీసీ మహిళలకు ఇందిరమ్మ కుట్టు మిషన్లు

**పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 23 :** వెనుకబడిన తరగతుల ఆర్థిక సాధికారత కోసం కుట్టు మిషన్లను నియోజకవర్గానికి 1,000 మిషన్లు కేటాయించారు. ఒక్కో మిషన్ విలువ రూ. 12,000, ఇది 100% సబ్సిడీతో పూర్తిగా ఉచితంగా ఇస్తారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతుంది. దరఖాస్తుదారు తప్పనిసరిగా 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళ అయి వెనుకబడిన తరగతుల బీసీ కులానికి చెందిన వారై ఉండాలి. కనీస విద్యార్హత 5వ తరగతి ఈ పథకంలో నిరుద్యోగులైన పేద మహిళలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, దివ్యాంగులు మరియు కుట్టుపనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు కావున మండలంలోని అర్హులైన ప్రతి బీసీ మహిళ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో అన్నారు

# దళిత సమాజానికి అండగా భారతీయ జనతా పార్టీ

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు.....




**పోరు తెలంగాణ ఆగస్టు 23 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కలశ వందన అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. దళిత సమాజానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు క్షేత్రాలను తీర్థ క్షేత్రాలుగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీది అని తెలిపారు. "జై భీమ్ జై మీమ్" నినాదాలతో దళిత సమాజాన్ని హిందూ సమాజం నుంచి విడగొట్టే ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంటరానితనం కనుమరుగవుతున్న పరిస్థితి వచ్చిందని, దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొన్నారు

# 2వ పీఆర్‌సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలి

టీజీఈజేఏసీ డిమాండ్....



**పోరు తెలంగాణ ఆగస్టు 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహించే ధర్నా సన్నాహక సమావేశం జరిగింది. 2వ పీఆర్‌సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, 6 డీఏలు విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల బకాయిలు చెల్లించాలని, వర్క్ అడ్జస్ట్‌మెంట్ జీవో 25ను రద్దు చేయాలని, పర్యవేక్షణ అధికారుల నియామకానికి సర్వీస్ రూల్స్ రూపొందించాలని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ నెల 27న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడి చరణ్‌దాస్, ఏటుకూరి శ్రీనివాసరావు, వైద్య శాంతికుమారి, జయదేవ్ అబ్రహం, శివప్రసాద్, ప్రభాకర్, డి. ఇస్తారి, జే. కేశవ్, ప్రకాశ్, దేవాజీ, బిక్షపతి, మహిపాల్, మహేష్, రాజ కమలాకర్‌రెడ్డి, ఆరిఫ్ అహ్మద్, అన్వర్ అహ్మద్. పాల్గొన్నారు

# ఆటో బంద్‌ను విజయవంతం చేయండి

ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి....




**పోరు తెలంగాణ ఆగస్టు 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24న చేపట్టనున్న ఆటో బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ముంజం ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. కాగజ్‌నగర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్లపై పన్నులు, లైసెన్స్, ఫిట్‌నెస్ తదితర చార్జీల భారాన్ని తగ్గించాలని, రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు సవరించాలని, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపులను అరికట్టాలని కోరారు. బంద్‌లో డ్రైవర్లు, కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కొండచిలువను సురక్షితంగా

# పట్టుకున్న అటవీ శాఖ సిబ్బంది





**పోరు తెలంగాణ ఆగస్టు 23: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ గ్రామంలో ఒక ఇంట్లోకి కొండచిలువ ప్రవేశించడంతో అటవీ శాఖ రెస్క్యూ బృందం తక్షణమే స్పందించింది. రెస్క్యూ పరికరాల సహాయంతో ఎలాంటి హాని కలగకుండా కొండచిలువను సురక్షితంగా బంధించారు. అనంతరం దీనిని సమీప రక్షిత అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కొండచిలువలు కనిపిస్తే హాని చేయకుండా వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ రేంజ్ అధికారి అస్మా, ఫారెస్ట్ బీట్ అధికారి సతీష్, యానిమల్ ట్రాకర్స్ రాజు, రామయ్య, నందు నాయక్, వసంత్ పాల్గొన్నారు.

## బరువు తగ్గాలని ప్లాన్ చేస్తున్నారా

# 7 డే ప్లాన్‌తో వండర్‌ఫుల్ ఛేంజ్



శరీర బరువును అదుపులో ఉంచుకోవడం అనేది నేటి కాలంలో ఒక పెద్ద సవాలుగా మారింది. చాలా మంది గంటల తరబడి శ్రమించి వ్యాయామాలు చేస్తేనే ఫలితం ఉంటుందని భావిస్తుంటారు. అయితే మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద ఎనభై శాతం ఆధారపడి ఉంటుంది. మనం రోజూ తినే పదార్థాలు మన శరీర జీవక్రియను మరియు శక్తిని ప్రభావితం చేస్తాయి. ఓ ఫిట్?నెస్? ఇన్?ఫ్లూయన్సర్? మాత్రం కేవలం తన ఇంటి భోజనాన్ని క్రమబద్ధీకరించుకోవడం ద్వారా ఇరవై కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. వెయిట్ లాస్ ప్రణాళికలో కేవలం ఆకలిని చంపుకోవడం కాకుండా శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు అందేలా జాగ్రత్తలు తీసుకున్నారు. సరైన సమయంలో సరైన మోతాదులో ఆహారం తీసుకోవడం వల్ల శరీరం లోపల పేరుకుపోయిన కొవ్వు కరగడానికి అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో మొదటి రెండు రోజులు శరీరాన్ని కొత్త ఆహారపు అలవాట్లకు అలవాటు చేయడం మీద దృష్టి పెట్టారు.మొదటి మూడు రోజులు తొలి రోజు ఉదయం అల్పాహారంగా కూరగాయలతో కూడిన అటుకుల ఉప్మా తీసుకోవాలి. మధ్యాహ్నం సమయంలో సొరకాయ కూరతో పాటు పెసర పప్పు మరియు జొన్న రొట్టెలు తీసుకోవడం మంచిది. రాత్రి వేళల్లో తేలికగా అరిగే గోధుమ రవ్వ ఉప్మా, పెరుగు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. రెండవ రోజు శనగపిండితో తయారు చేసిన అట్టు మరియు పుదీనా పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం కూరగాయల అన్నం మరియు పెరుగు పచ్చడి తీసుకోవచ్చు. మూడవ రోజు అల్పాహారంగా ఓట్స్ తో చేసిన జావ తీసుకోవాలి. మధ్యాహ్నం రెండు రొట్టెలు మరియు పప్పు కూర తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత బలం లభిస్తుంది. ముఖ్యంగా ఈ సమయంలో మధ్య మధ్యలో ఆకలి వేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం తేమను కోల్పోకుండా ఉంటుంది. పండ్ల రసాల కంటే నేరుగా పండ్లను తీసుకోవడం వల్ల పీచు పదార్థం అధికంగా అందుతుంది. దీనివల్ల కడుపు నిండుగా అనిపించి అనవసరమైన పదార్థాల మీదకు మనసు వెళ్లకుండా ఉంటుంది. ఈ మూడు రోజులు శరీరం లోపల శుద్ధి ప్రక్రియ మొదలవుతుంది. తర్వాతి నాలుగు రోజులు నాల్గవ రోజు ఉదయం కూరగాయలతో చేసిన ఉప్మా మరియు పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం కిచిడీ మరియు బీట్రూట్ ముక్కలు తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఐదవ రోజు పెసరపప్పుతో చేసిన అట్టు తీసుకోవాలి. మధ్యాహ్నం బెండకాయ కూర మరియు పెరుగు తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన కాల్షియం లభిస్తుంది. ఆరవ రోజు అల్పాహారంగా ఇడ్లీ మరియు కొబ్బరి పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం తక్కువ నూనెతో చేసిన రాజ్మా కూర మరియు అన్నం తీసుకోవచ్చు. ఏడవ రోజు ఇంటి వద్ద తయారు చేసిన కూరగాయల రొట్టె మరియు మధ్యాహ్నం మెంతి ఆకు కూర తీసుకోవాలి. చివరి రోజు రాత్రి సమయంలో పనీర్ ముక్కలు మరియు సూప్ తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. ఈ ఏడు రోజులు కేవలం భోజనం మీద మాత్రమే కాకుండా మధ్యలో తీసుకునే చిరుతిండి మీద కూడా దృష్టి పెట్టాలి. వేయించిన శనగలు లేదా బాదం పప్పులు తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలకు దూరంగా ఉండాలి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గుర్తించాలి. మన ఇంటి వంటలతోనే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉన్నప్పుడు కృత్రిమ పద్ధతులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. ఈ ప్రణాళికను క్రమం తప్పకుండా పాటిస్తే ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయి.

## లైఫ్‌కు తగ్గట్టుగా డైట్ ఛేంజ్ చేసుకోండి

# భారం అనిపించకుండానే వెయిట్ లాస్




బరువు తగ్గడం అనేది చాలామంది దృష్టిలో ఒక పెద్ద ప్రహసనం. కఠినమైన ఆహార నియమాలు, గంటల తరబడి జిమ్‌లో కష్టపడటం వంటివి చేస్తేనే ఫలితం ఉంటుందని భావిస్తారు. కానీ సోషల్ మీడియాలో 'కోచ్ కెవ్'గా ప్రసిద్ధి చెందిన ఫిట్‌నెస్ నిపుణుడు ఒక భిన్నమైన విషయాన్ని చెబుతున్నారు. ఇప్పటివరకు 900 మందికి పైగా క్లయింట్లు 20 నుండి 100 పౌండ్ల బరువు తగ్గడానికి ఆయన సహాయపడ్డారు. కోచ్? కెవ్? చెప్పే అతి ముఖ్యమైన సూత్రం ఏమిటంటే.. "డైట్ కోసం మీ జీవితాన్ని మార్చుకోకండి, మీ జీవితానికి అనుగుణంగా డైట్‌ను మలచుకోండి". సాధారణ నియమాలను పాటిస్తే 40 ఏళ్ల వయసులో ఉన్న వ్యక్తి కూడా 50 ఏళ్లకు చేరుకునే సరికి ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటాడు. ఇది కేవలం బరువు తగ్గడం కోసం మాత్రమే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం అవసరమైన మార్పు. ఆ సుస్థిరమైన 4-స్టెప్ ప్లాన్ విశేషాలు ఇప్పుడు చూద్దాం. పోషణ, శిక్షణ బరువు తగ్గడంలో ఆహారం అత్యంత కీలకమైన అంశం. కోచ్ కెవ్ ప్రకారం, మీ ప్రస్తుత దినచర్యను మార్చుకోకుండానే ఆహార ఎంపికలను మెరుగుపరచుకోవాలి. మీరు ఖర్చు చేసే క్యాలరీల కంటే 500 క్యాలరీలు తక్కువగా తీసుకోవాలి. అలాగే శరీర బరువులో ప్రతి పౌండ్‌కు 0.8 గ్రాముల ప్రోటీన్ అందేలా చూసుకోవాలి. ప్రతిరోజూ కొత్త వంటకాల కోసం వెతకకుండా, మీకు నచ్చిన 5 నుండి 10 ఆరోగ్యకరమైన వంటకాలను పదే పదే మార్చి తీసుకోవడం వల్ల గందరగోళం తగ్గుతుంది. ఇక వ్యాయామం విషయానికి వస్తే, వారానికి 3 నుండి 4 సార్లు, రోజుకు 45 నుండి 60 నిమిషాల పాటు వెయిట్ లిఫ్టింగ్ చేయడం వల్ల కండరాలు దృఢంగా మారి కొవ్వు త్వరగా కరుగుతుంది. శారీరక శ్రమ, నిద్ర శరీర బరువును బట్టి వారానికి 1 నుండి 3 పౌండ్ల బరువు తగ్గడం ఆరోగ్యకరం. దీనికోసం రోజూ కనీసం 10 వేల అడుగులు నడవాలి. రోజువారీ నడక వల్ల సుమారు 400 నుండి 500 క్యాలరీలు అదనంగా ఖర్చవుతాయి, ఇది వారానికి ఒక పౌండ్ కొవ్వు తగ్గడానికి సమానం. వారానికి రెండు లేదా మూడు సార్లు 20 నుండి 40 నిమిషాల పాటు సాధారణ కార్డియో వ్యాయామాలు చేయాలి. వీటన్నింటితో పాటు నిద్ర చాలా ముఖ్యం. రోజుకు 7 నుండి 8 గంటల నిద్ర లేకపోతే ఆకలిని ప్రేరేపించే హార్మోన్లు పెరిగి, జంక్ ఫుడ్ తినాలనే కోరిక కలుగుతుంది. పడుకునే ముందు స్క్రీన్ చూడటం మానేసి, చల్లని మరియు చీకటి గదిలో నిద్రపోవడం వల్ల మెటబాలిజం మెరుగుపడుతుంది.

## మీకూ ఉన్నట్లుండి ఊపిరి బిగపట్టి.. ఉక్కిరిబిక్కిరి అవుతుందా ఇలా ఎందుకు జరుగుతుందంటే



కొన్ని సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుంది. ఇలా ఎందుకు జరుగుతుందో చాలా మందికి అర్థం కాదు. పైగా దీనిని సాధారణ విషయంగా పరిగణించి నిర్లక్ష్యం వహిస్తుంటారు. ఇలాంటి శ్వాస సంబంధిత సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువగా అంచనా వేయకూడదు. ఎందుకంటే. నేటి కాలంలో శ్వాసకోశ సంబంధిత ఆరోగ్య సమస్యలు చాలా మందిని వెంటాడుతున్నాయి. కానీ దీని గురించి శ్రద్ధ తీసుకునే వారికంటే నిర్లక్ష్యం చేసే వారే ఎక్కువ. ఇలాంటి సమస్యలకు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోవడం చాలా ప్రమాదకరం. అది శరీరం పలు తీవ్ర సమస్యలకు సంకేతం కావచ్చు. కాబట్టి శ్వాసకోశ సంబంధిత సమస్యలకు కారణమేమిటి? దీని లక్షణాలు ఏమిటి? ఈ రకమైన సమస్య బారిన పడే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంది? అనే విషయాలు ఇక్కడ తెలుసుకుందాం. శ్వాస ఆడకపోవడానికి కారణాలు అధిక శారీరక శ్రమ, శరీర బలహీనత, అధిక బరువు, మానసిక ఒత్తిడి, ఆందోళన వంటివి శ్వాస సమస్యలకు కారణం కావచ్చు. దుమ్ము, కాలుష్యం, వాతావరణ మార్పులు, అలెర్జీ సమస్యలు కూడా శ్వాసను ప్రభావితం చేస్తాయి. ఏయే వ్యాధులకు ఇది సంకేతం నిరంతరాయంగా ఆయాసం రావడం అనేది ఆస్తమా, బ్రాంకైటిస్, ఇతర ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల లక్షణం. అంతేకాకుండా గుండె వైఫల్యం, రక్తనాళాలలో అడ్డంకులు వంటి గుండె సంబంధిత సమస్యలు కూడా ఆయాసానికి కారణం కావచ్చు. రక్తహీనత ఉన్నవారి శరీరానికి తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల ఆయాసం వచ్చే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో థైరాయిడ్ అసమతుల్యతలు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు కూడా దీనికి కారణం కావచ్చు. ఒకవేళ ఆయాసంతో పాటు ఛాతీ నొప్పి, తల తిరగడం, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## ఇలా చేస్తే దుమ్ము పట్టిన మీ సీలింగ్ ఫ్యాన్ చిటికెలో తళతళలాడుతుంది



ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ శుభ్రం చేయడం ఓ పెద్ద టాస్క్. గంటల తరబడి రుద్ది శుభ్రం చేయడానికి గృహిణులు ఆపసోపాలు పడుతుంటారు. గాలిలోని తేమ, ధూళి కణాలు కలిసి ఫ్యాన్ రెక్కలపై నల్లటి జిగురు పొరను ఏర్పరుస్తాయి. ఈ మురికి ఫ్యాన్ వేగాన్ని తగ్గిస్తుంది. గాలి కూడా వేడెక్కడం మొదలవుతుంది. మీ ఇంటిని మురికి చేయకుండా, ఏమాత్రం సమయం తీసుకోకుండా ఫ్యాన్‌ను సులువుగా చిటికెలో శుభ్రం చేయవచ్చు. అదెలాగో ఇక్కడ తెలుసుకుందాం. గాలిలోని తేమ, ధూళి కణాలు కలిసి ఫ్యాన్ రెక్కలపై నల్లటి జిగురు పొరను ఏర్పరుస్తాయి. ఈ మురికి ఫ్యాన్ వేగాన్ని తగ్గించి, గాలి వేడెక్కేలా చేస్తుంది. అందువల్ల క్రమం తప్పకుండా సీలింగ్ ఫ్యాన్ శుభ్రపరచడం చాలా ముఖ్యం. పాత దిండు కవరును తీసుకుని నిచ్చెన లేదా స్టూల్ ఎక్కి ఫ్యాన్ రెక్కలలో ఒకదాని లోపల పెట్టాలి. రెక్క కవరు లోపల ఉంటుంది.

# ఎండల్లో చల్లగా ఉంటుందని కూల్‌డ్రింక్స్ తాగేస్తున్నారా ఈ మ్యాటర్ తెలుసుకోకపోతే బాడీ షెడ్డుకే




వేసవిలో ఉపశమనం కోసం తాగే శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరం. అధిక సుక్రోజ్, హానికర రసాయనాల వల్ల ఊబకాయం, మధుమేహం, దంత సమస్యలు, ఫ్యాటీ లివర్ వంటి రోగాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు వంటి సహజ పానీయాలు ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండలు దంచికొడుతున్నాయి.. భానుడి భగభగలు, ఉక్కపోత, వేసవితాపంతో జనం అల్లాడుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందడానికి చాలామంది శీతల పానీయాలను ఆశ్రయిస్తుంటారు. దీంతో కూల్ డ్రింక్స్‌కు భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. అయితే, ఈ పానీయాలు తాత్కాలికంగా చల్లదనాన్ని, ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, వాటిలో ఉండే అధిక సుక్రోజ్ దీర్ఘకాలికంగా అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్‌లో అధికంగా సుక్రోజ్, ఫ్రక్టోజ్, కార్న్ సిరప్, కార్బోనేటెడ్ వాటర్, కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్ వంటి హానికరమైన పదార్థాలు ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం (టైప్ 2), పోషకాహార లోపం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయి. ఈ పానీయాలు తాగినప్పుడు వెంటనే శక్తి స్థాయిలు పెరిగినట్లు అనిపించినా, అది చక్కెర వల్ల కలిగే తాత్కాలిక ప్రభావం మాత్రమే.. క్రమంగా శరీరం వీటికి అలవాటుపడిపోతుంది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఎవరికైనా శీతల పానీయాలను క్రమం తప్పకుండా సేవించడం మంచిది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శీతల పానీయాల్లోని ఆమ్లాలు పంటి ఎనామిల్‌ను బలహీనపరుస్తాయి. దీనివల్ల పంటి నొప్పి, సున్నితత్వం, క్యావిటీస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అదనంగా, పానీయాల్లోని రంగులు దంతాలపై మరకలను ఏర్పరుస్తాయి. పోషకాహార విలువలు చాలా తక్కువగా ఉండే ఈ డ్రింక్స్‌లో నీళ్లు, చక్కెర, కృత్రిమ రుచులు తప్ప విటమిన్లు, మినరల్స్ వంటివి దాదాపు ఉండవు. వీటిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో అవసరమైన పోషకాలు లోపించి, బలహీనత, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి. సుక్రోజ్ అనేది ఒక రకమైన చక్కెర, ఇది ఎక్కువగా ప్రాసెస్డ్ ఫుడ్స్, డ్రింక్స్‌లో ఉపయోగిస్తారు. అధిక చక్కెర వినియోగం బరువు పెరగడానికి, శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగి ఊబకాయానికి దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాన్ని గణనీయంగా పెంచుతుంది. కాలేయం అధిక చక్కెరను ప్రాసెస్ చేయలేనప్పుడు ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఉత్పన్నమవుతుంది. కార్బోనేటెడ్ వాటర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేయగా, ఫాస్ఫోరిక్ యాసిడ్ ఎముకల నుండి కాల్షియంను తగ్గించి, వాటిని బలహీనపరుస్తుంది.

ఎండల్లో ఈ డ్రింక్స్ తాగండి: ఈ నేపథ్యంలో, వేసవిలో శీతల పానీయాలకు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తరచుగా మంచినీళ్లు తాగడంతో పాటు, చెరుకు రసం, సబ్జా గింజల వాటర్, కొబ్బరినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి సహజమైన పానీయాలు ఆరోగ్యానికి చాలా మంచివి. మజ్జిగను పలచగా, చల్లని నీటితో కలిపి, కొద్దిగా ఉప్పు వేసుకొని తాగడం డీహైడ్రేషన్ నివారిస్తుంది. నిమ్మరసంలో కూడా తక్కువ ఉప్పు, చక్కెర కలుపుకొని పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది. బార్లీ వాటర్ కూడా వేసవిలో డీహైడ్రేషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మొత్తంగా, వేసవి తాపానికి తాత్కాలిక ఉపశమనం కోసం కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం కంటే, పైన పేర్కొన్న సహజ, ఇంట్లో తయారుచేసిన పానీయాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. నిపుణులు సూచించిన విధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఎంతో ముఖ్యం. ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలున్నా.. సందేహాలున్నా వైద్య నిపుణులను సంప్రదించండి.

# అశ్వగంధ ఆకులు వాడుతున్నారా ఆయుర్వేద మూలికపై వచ్చిన కొత్త రూల్స్ గురించి తెలుసా





తాజా అడ్వైజరీ ప్రకారం, హెల్త్ సప్లిమెంట్లు, ఇతర ఆహార ఉత్పత్తులలో కేవలం అశ్వగంధ వేర్లు, వాటి నుంచి తీసిన సారాన్ని మాత్రమే వాడాలి. కొన్ని కంపెనీలు అశ్వగంధ ఆకులను కూడా పొడి రూపంలోనో లేదా ఇతర రూపాల్లోనో వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు, ఇది నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అశ్వగంధ ఆయుర్వేదంలో దీనికి ఉన్న ప్రత్యేకత గురించి మనందరికీ తెలిసిందే. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మంచి నిద్ర కోసం ప్రపంచవ్యాప్తంగా చాలామంది అశ్వగంధ సప్లిమెంట్లను వాడుతున్నారు. అయితే, పెరుగుతున్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అధికారం (ఖీూూా×) కీలకమైన హెచ్చరికను జారీ చేసింది. అశ్వగంధ ఉత్పత్తుల తయారీలో ఏ భాగాలను వాడాలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

**ఆకులు ఎందుకు వాడకూడదు:** అశ్వగంధ వేర్లు శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా వాడుకలో ఉన్నాయి. కానీ ఆకులు, కాడలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆకుల్లో ఆల్కలాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి, ఇవి మన జీర్ణవ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా కాలేయంపై విషప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం అశ్వగంధ ఆకుల వాడకంపై నిషేధం విధించింది. కంపెనీలు తమ ఉత్పత్తుల ప్యాకెట్ల మీద ఏ భాగాన్ని వాడారో స్పష్టంగా పేర్కొనాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశించింది. చాలా బ్రాండ్లు కేవలం 'అశ్వగంధ' అని మాత్రమే రాస్తున్నాయని, ఇది వినియోగదారులను అయోమయానికి గురిచేస్తుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మోతాదు మించితే ముప్పే!:** అశ్వగంధ ఔషధ గుణాలు కలిగిన మూలిక కాబట్టి, దానిని ఆహారంలా ఎంతపడితే అంత తీసుకోకూడదు. సాధారణంగా రోజుకు 300 నుండి 600 మి.గ్రా మోతాదు మాత్రమే సురక్షితమని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఒకవేళ 1000 మి.గ్రా కంటే ఎక్కువ మోతాదు తీసుకుంటే వికారం, డయేరియా వంటి జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు ఇతర మందులు వాడుతున్న వారు అశ్వగంధను వైద్యుల సలహా లేకుండా అస్సలు వాడకూడదు. మీరు ఏదైనా అశ్వగంధ సప్లిమెంట్‌ను కొనేటప్పుడు అది వేర్లతో తయారైందా లేదా అనేది ఖచ్చితంగా గమనించండి. ఏ ఆరోగ్య ప్రయోజనం కోసమైనా దీనిని 8 నుండి 12 వారాల కంటే ఎక్కువ కాలం వాడకూడదు. సరైన జాగ్రత్తలు పాటించి ప్రకృతి అందించిన ఈ మూలికతో ఆరోగ్యాన్ని పదిలపరుచుకోండి.

# బాలింతలకు వెంటనే పాలు పట్టాలంటే ఈ నెరడు కూర పర్ఫెక్ట్ జన్మలో మర్చిపోలేని రుచితో




బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరడుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. మరి, ఇంకెందుకు లేట్ దీనిని ఎలా చేయాలో ఇక్కడ చూద్దాం. మటన్ నెరడుకూరకు కావాల్సిన పదార్థాలు : అరకిలో మటన్ నెరడు , రెండు ఉల్లిపాయలు, రెండు టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం , అర టేబుల్ స్పూన్ పసుపు , రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, మూడు టేబుల్ స్పూన్స్ నూనె , నాలుగు కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి. మటన్ నెరడుకూరకు కావాల్సిన పదార్థాలు : అరకిలో మటన్ నెరడు , రెండు ఉల్లిపాయలు, రెండు టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం , అర టేబుల్ స్పూన్ పసుపు , రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, మూడు టేబుల్ స్పూన్స్ నూనె , నాలుగు కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి. ముందుగా మటన్ నెరడును ఇలా ఉడికించాలి: కుక్కర్ తీసుకుని మటన్ నెరడు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఉప్పు, ఒక గ్లాస్ నీళ్లు వేసి 5 విజిల్స్ వచ్చే వరకు స్టవ్ మీదే బాగా ఉడికించాలి. ఇలా చేస్తే తినడానికి కూడా రుచిగా ఉంటుంది. దీనిని ఎక్కువగా పాత రోజుల్లో బాగా చేసుకుని తినేవాళ్ళు. మీరు కూడా ఈ ఆదివారం తినండి. ముందుగా మటన్ నెరడును ఇలా ఉడికించాలి: కుక్కర్ తీసుకుని మటన్ నెరడు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఉప్పు, ఒక గ్లాస్ నీళ్లు వేసి 5 విజిల్స్ వచ్చే వరకు స్టవ్ మీదే బాగా ఉడికించాలి. ఇలా చేస్తే తినడానికి కూడా రుచిగా ఉంటుంది. దీనిని ఎక్కువగా పాత రోజుల్లో బాగా చేసుకుని తినేవాళ్ళు. మీరు కూడా ఈ ఆదివారం తినండి. మసాలాలు వేసి ఈ విధంగా ఉడికించాలి: ఒక పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, కరివేపాకు, నాలుగు పచ్చిమిర్చి, కట్ చేసిన ఉల్లిపాయలు గోల్డ్ రంగులోకి మారే వరకు వాటిని వేయించాలి. అలాగే, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు టమోటాల , ఒక టేబుల్ స్పూన్ కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. మసాలాలు వేసి ఈ విధంగా ఉడికించాలి: ఒక పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, కరివేపాకు, నాలుగు పచ్చిమిర్చి, కట్ చేసిన ఉల్లిపాయలు గోల్డ్ రంగులోకి మారే వరకు వాటిని వేయించాలి. అలాగే, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు టమోటాల , ఒక టేబుల్ స్పూన్ కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరడుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. అంతే, గ్యాస్, ఎసిడిటీ కూడా సమస్యలు రాకుండా ఉంటాయి. ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరడుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.) కానీ, బాలింతలు ఈ కూరను తినేటప్పుడు వైద్యున్ని సంప్రదించి తినాలి. ఎందుకంటే, ఇది తిన్న తర్వాత కొందరికి పడదు. కాబట్టి, తినే టప్పుడు జాగ్రత్త. ఇక తినే వాళ్లు వారంలో ఒకసారి తింటే సరిపోతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.)

